380) మలహరి

ప॥ అందుకేపో నీపై నాసపుట్టి కొలిచేది । మందలించితి నిక మరి నీచిత్తము ॥

చ॥ యిందరు జెప్పగా వింటి యెవ్వరికైనా విష్ణుడే । కందువ మోక్ష మియ్య గర్త యనగా ।
ముందే వింటి నారదుడు ముంచి నిన్ను బాడగా । పొందుగ లోకములోన బూజ్యుడాయననుచు ॥

చ॥ అప్పటి వింటి లోకము లన్నిటికి హరియే । కప్పి రక్షకత్వానకు గర్త యనగా ।
యిప్పుడే వింటి ధృవుడు యిటు నిన్ను నుతించే । వుప్పతిల్లి పట్ట మేలుచున్నాడనుచు ॥

చ॥ యిదె వింటి శ్రీవేంకటేశ బ్రహ్మకు దండ్రివై । కదిసి పుట్టించ బెంచ గర్త వనుచు ।
వదలక వింటి నీకు వాల్మీకి కావ్యము చెప్పి । చెదర కాద్యులలో బ్రసిద్ధుడాయనందుకు ॥